కర్నూలు | నంద్యాల
వార్త
16 ఏప్రిల్ , 2023 ఆదివారం పేజీలు 4

ఆన్‌లైన్ ద్వారా టికేట్ల జారీపై సమావేశం..

శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్15,ప్రభాతవార్త

శ్రీశైలందేవస్థానంలో ఆన్‌లైన్ ద్వారా టికేట్ల జారీపై శనివారంనాడు భ్రమరాంబా సదన్ అతిధి గృహములోని సమావేశ మందిరములో దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న ఆధ్యక్షతన అన్ని విబాగాల యూనిట్ అదికారులు మరియు పర్యవేక్షకులతో సమావేశం నిర్వహించడం జరిగింది.కాగా మే01 వ తేది నుండి అన్ని ఆర్జితసేవలు మరియు శ్రీస్వామి వార్ల స్పర్శదర్శనం టికేట్లను భక్తులకు ఆన్‌లైన్ ద్వారానే జారీ చేయాలని నిర్ణయించిన సంగతి విధితమే.టికేట్ల జారీ విషయంల సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.ఈ సందర్భగా ఈఓ మాట్లడుతూ ఏప్రిల్ 25వ తేది నాటికి టికేట్లను దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ నందు అందుబాటులో ఉంచాలని ఐటి విబాగాన్ని ఆదేశించారు.భక్తులు ఆన్‌లైన్ ద్వారా టికేట్లు పొందడంలో తగు అవగాహన కల్పించి, శ్రీశైలం ప్రదాన కూదళ్లలో మరియు అన్ని సత్రాల వద్ద బోర్డులను ఏర్పాటు చేసి విసృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.అదే విధంగా సామాజిక మాధ్యమాలలో మరియు దేవస్థానం శ్రీశైలం టివి నందు కూడా ప్రచారం కల్పించాలని పేర్కన్నారు.భక్తులకు తెలిసే విధంగా తగు ప్రచారాన్ని కల్పించాలన్నారు.స్పర్శదర్శనం కూడా నిర్ధిష్ట వేళల్లోనే కల్పించే విషయాన్ని కూడా భక్తులకు తెలియజేసేందుకు అవసరమైన చర్యలు

తీసుకొవాలన్నారు.ఆన్‌లైన్ ద్వారా పోందిన ఆయా టికేట్లను స్కానింగ్ జరిపిన తదుపరి ఆధార్ గుర్తింపు అనుసరించే భక్తులకు ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో సహయ అసిస్టేంట్ కమీషనర్ వెంకటేష్,సహయ కార్యనిర్వహణాదికారులు మొహన్,ఫణిధర ప్రసాద్, హరిదాసు, శ్రీశైలప్రభ సంపాదకులు డా.సి.అనిల్ కుమార్,ప్రజా సంబందాల అదికారి టి.శ్రీనివాసరావు,శ్రీశైలం సర్కిల్ ఇన్స్ పేక్టర్ దివాకర్‌రెడ్డి,పర్యవేక్షకులు తదితరులు పాల్గోన్నారు.

రైతుల అభివృద్ధి కోసం కృషి చేయండి

– మంత్రి గుమ్మనూరు జయరాం

ఆలూరు,ఏప్రిల్ 15,ప్రభాతవార్త

రైతన్నల అభివృద్ధి కోసం సొసైటీ చైర్మన్లు కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆలూరు సొసైటీ చైర్మన్‌గా హరిజన హనుమంతమ్మ, బెల్దోన సొసైటీ చైర్మన్‌గా ఉనేబాది మల్లికార్జున(అలియాస్ దేగులపాడు మల్లికార్జున)లు ఎన్నికయ్యారు. వీరు మంత్రి గుమ్మనూరు జయరాంను కలిసి పూలమాలతో ఘనంగా మంత్రిని సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల సుపరిపాలనలో రైతన్నలకు పెద్దపీఠ వేశారన్నారు. రైతన్నల అభివృద్ధి కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్లు కూడా రైతుల అభివృద్ధి కోసా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు సొసైటీ చైర్మన్ తనయుడు పెట్రోల్‌బంకు కిషోర్,వైస్ ఎంపిపి భర్త శ్రీధర్,కురుకుంద సర్పంచ్ దేవిరెడ్డి,వార్డు సభ్యులు ప్రకాష్, జీరాగౌడ్, ఉప సర్పంచ్ మణికంఠ,నాయకులు నాగార్జున, పవన్, భరత్,వన్నూరు స్వామి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ పాదయాత్రతో టిడిపిలో కొత్త జోష్..

- తుగ్గలి మండలంలోకి ప్రవేశించిన నారా లోకేష్ పాదయాత్ర
- శభాష్‌పురం వద్ద నారా లోకేష్‌కు ఘనస్వాగతం పలికిన టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు
- పాదయాత్రకు ఊరూరా కదిలొచ్చిన తెలుగుతమ్ముళ్లు
- ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు కదిలిన నారా లోకేష్
- లోకేష్ పాదయాత్రతో టిడిపి నేతలలో నూతనోత్తేజం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రతో టిడిపిలో కొత్త జోష్ నెలకొంది. నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర ఉదయం 10.30గంటలకు పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలంలోని శభాష్‌పురం గ్రామం వద్ద మండలంలోకి ప్రవేశించింది. మండలంలోకి ప్రవేశించిన నారా లోకేష్‌కు పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబుతో పాటు టిడిపి నాయకులు గజమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌తో పాటు కర్నూలు జిల్లా టిడిపి ఇంచార్జ్ సోమిశెట్టి వెంటకేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ కెఈ ప్రభాకర్,ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే భూమా అఖీలప్రియ, నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనంద రెడ్డి,పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరితతో పాటు ఆయా నియోజకవర్గాల ఇంచార్జ్‌లు పాల్గొన్నారు. యువగళం పాదయాత్రకు ఊరూరా బైక్, ఆటోలలో వేలాదిగా జనం ప్రభంజనంలా కదిలివచ్చారు. పల్లెపల్లెలో దారి పొడవునా పార్టీ జెండాలతో నాయకుల ఫ్లెక్సీలతో పచ్చటి తోరణాలతో పసుపుమయం అయ్యాయి.

తుగ్గలి,ఏప్రిల్ 15,ప్రభాతవార్త

పాదయాత్రలో నారా లోకేష్ దారిపొడుగునా అభివాదం చేస్తూ, ఆప్యాయంగా పలకరిస్తూ విజయ సంకేతాన్ని చూపిస్తూ ముందుకు కదిలారు. నారా లోకేష్‌తో శభాష్‌పురం గ్రామస్తులు మాట్లాడారు. గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వేసవిలో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదురో్వాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంకులు పైపులైన్ కొళాయిలు లేకపోవడంతో తాగునీటి కోసం సమీపంలోని పొలాల్లోని బోర్ల వద్దకు వెళ్లి తాగునీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి గ్రామంలో నెలకొందని ఆయనకు విన్నవించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో గ్రామంలో బోర్లు వేయించి పైపులైన్లు వేసే లోపు ప్రభుత్వం మారడంతో గతంలో చేసిన పనులు నేటికీ నిలిచిపోయాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పత్తికొండ,తుగ్గలి ప్రాంతాలలో ఎలాంటి పరిశ్రమలు లేకపోవడంతో గ్రామాల్లోని ప్రజలు పొట్ట చేతబట్టుకుని ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

2లో

యువగళం పాదయాత్రలో లోకేష్‌కు నీరాజనం

– నంద్యాల నుంచి భూమా అనుచరులు వేలాది మంది

నంద్యాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్తః

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర పత్తికొండ నియోజకవర్గంలో జరుగుతుంది. నంద్యాల జిల్లా నుంచి టిడిపి కార్యకర్తలు వేలాదిమందిగా పాదయాత్రకు తరలివెళ్లారు. పత్తికొండ నియోజకవర్గం ఇంచార్జీ కెఇ శ్యాంబాబుతో కలిసి సోత్రేయ రంగాపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి పాదయాత్ర చేశారు. రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి బి గోవిందనాయుడు, బనగానపల్లె బిసి జనార్థన్‌రెడ్డి, డోన్ ఇంచార్జీ ధర్మవరం సుబ్బారెడ్డిలు లోకేష్‌తో కలిసి పాదయాత్ర చేశారు. పాదయాత్రలో అనేక సమస్యలను వింటూ ముందుకు సాగిపోతున్నారు. ప్రతి పల్లెలో టిడిపి కార్యకర్తలు, నాయకులు నారాలోకేష్‌కు పాదయాత్రలో వస్తున్న అదరణ చేసి వైసీపీ నాయకులు అందోళన చెందుతున్నాంన్నారు. వచ్చే పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పార్టీ విజయం సాధిస్తుందని ఏ శక్తులు టిడిపి గెలుపును అడ్డుకోలేవని తెలిపారు. ఈయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆ స్థలంపై .. రగడ, రబస ఎందుకు..!?

- ప్రభుత్వ స్థలమా? పాఠశాల స్థలమా?
- అక్రమణకు పలుసార్లు ప్రయత్నం - ఇందులో ఏవరి ప్రమేయం
- మున్సిపాలిటి అధికారులు.. పోలీసు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారం
- పనులు చేసే గుత్తేదారు ఏవరో తెలపని వైనం!
- సెలవుల్లో మున్సిపల్ కమీషనరు?
- పట్టణంలోని ఆ ప్రాంతంలో ఉద్రిక్తత పరిస్థితులు

2లో

నంద్యాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్తః

నంద్యాల జిల్లా అయిన తరువాత ఆక్రమణలకు హద్దులేకుండా పోతున్నాయని పట్టప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. రైతు బజారు వెనుకభాగాన రామకృష్ణ ఎయిడెడ్ పాఠశాలకు చెందిన ఖాళీస్థలంపై గత ఏడాది కాలంగా పలుసార్లు అక్రమణకు గురవుతూ అడ్డగిస్తు ఉండడంతో సమస్య అలగే ఉండిపోయింది. శనివారం నాడు కొంతమంది కూలీలు ఆ ప్రాంతంలో ప్రహరీగోడ నిర్మించడానికి వచ్చారు. గత రెండు రోజులుగా ఈసమస్యపై పట్టణంలో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. ఈస్థలం వివాదరహితంగా ఉండడంతో ఆ ప్రాంతంలో ఉన్న ప్రముఖ న్యాయవాది లీగల్‌సేల్ మాజీ అధ్యక్షుడు తాతిరెడ్డి తులసిరెడ్డి, మాజీ కౌన్సిలర్ చింతల సుబ్బరాయుడు, న్యాయవాది బాలస్వామి, తదితరులు ఆ ప్రాంతంలో ప్రహరీగోడ నిర్మిస్తున్న వారిని అడ్డగించి మీకు నిర్మాణం చేయమని ఏవరు చెప్పారు అని ప్రశ్నించారు. కూలీలు మున్సిపల్ అధికారులే మాకు పనులు చేయమని పురమాయించారని, పైసలు వారే ఇస్తామని కూలీలు పేర్కొన్నారు. న్యాయవాది తులసిరెడ్డి తెలిపిన వివరాల మేరకు ఈస్థలం 1999లో ప్రముఖ హైకోర్టు సీనియర్ న్యాయవాది ఏరాసు అయ్యపరెడ్డి హైకోర్టులో పిటిషన్ వేసి ప్రజలు, రైతులకు, విద్యార్థులకు ఉపయోగపడేవిధంగా ఆటస్థలంగా ఉపయోగించుకోవాలని వేశారు. 2006 సంవత్సరంలో హైకోర్టు తీర్పుఇస్తు ఏవరి అనుమతి లేకుండా ఆస్థలంలో ఏ కట్టడాలు నిర్మించకూడదని అదేశాలు జారీచేసిందని ఆయన తెలిపారు. ఈస్థలంలో ఏవరైనా కట్టడాలు కడితే కోర్టు ధిక్కరణ కిందికి వస్తుందని అధికారులు బాధ్యులు అవుతారని తులసిరెడ్డి పేర్కొన్నారు. గత నెలరోజుల క్రితం ఆ ఖాళీస్థలంలో పద్మావతీనగర్‌లో ఉన్న మట్టిని, మొద్దులను ఆప్రాంతంలో వేసి పిల్లలు అడుకోకుండా చేశారన్నారు. పెద్ద కొట్టాలకు చెందిన ఓ వ్యక్తి శనివారం ఆప్రాంతంలో ప్రహరీగోడ నిర్మించారు. దీనిపై తులసిరెడ్డి స్కూల్ యాజమాన్యం, మున్సిపల్ అధికారుల అనుమతి లేకుండా కొంతమంది రాజకీయాలు చేస్తు అక్రమణ నిర్మాణాన్ని కట్టిస్తున్నారని అరోపించారు. ఆప్రాంతంలో ఆస్థలం ఏవరికి చెందిందో ఆ వ్యక్తులు పగలు కట్టించుకోవచ్చు అక్రమ కట్టడం కావడంతో రాత్రిపగలు పోలీస్ పహారాతో కట్టడంలో అంతర్యమేమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 6 నెలల క్రితం లక్ష్మయ్య అనే వ్యక్తి ప్రహరీగోడ నిర్మించేందుకు వస్తే కోర్టు కాగితాలు చూపిస్తే వెనుతిరిగి వెళ్లారన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వీల్ చైర్స్ పంపిణీ

వీల్ చైర్స్‌ను ఫ్లోరోసిస్ బాధితులకు అందజేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన.

కర్నూలు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : 2.10 లక్షల రూపాయలు విలువ చేసే 42 వీల్ చైర్స్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన ఫ్లోరోసిస్ బాధితులకు అందజేశారు. శనివారం నగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం ఆవరణంలో ఫ్లోరోసిస్ వ్యాధితో బాధపడుతున్న 42 మందికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి తో కలిసి వీల్ చైర్స్ పంపిణీ గావించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారు అన్ని మండలాల్లో సర్వే చేసిన తర్వాత 42 మంది ఫ్లోరోసిస్ వ్యాధి గ్రస్తులను గుర్తించారు. ఈ వ్యాధితో బాధపడుతున్న వారికి వీల్ చైర్స్ అవసరమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ బ్రాంచ్‌కి నివేదిక ఇవ్వడం జరిగింది ఆ నివేదిక ఆధారంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ 2.10 లక్షల రూపాయలు విలువ చేసే 42 వీల్ చైర్స్‌ని కర్నూలు జిల్లా బ్రాంచ్ కి అందజేసిన వీల్ చైర్స్ ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సేవలు బాగున్నాయని ఇదే తరహాలో ప్రజలకు విస్తృతంగా సేవలు అందించాలని రెడ్ క్రాస్ సొసైటీ వారికి సూచించారు.అంతకుముందు రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ లోని అధునాతన పరికరాలను, బ్లడ్ బ్యాంక్ ని జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలను చైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. జిల్లా చైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు రాబోయే రోజులలో విస్తృతంగా రెడ్ క్రాస్ సొసైటీ యొక్క కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాలలో విస్తరింప చేస్తామని తెలిపారు, ఈరోజు

పంపిణీ గావించిన వీల్ చైర్స్ ఒక్కొక్క దాని ఖరీదు 5000 రూపాయలు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డాక్టర్ మహేంద్ర కుమార్, కెవి సుబ్బారెడ్డి ఎంసీ మెంబర్స్ జి శ్రీనివాస్ యాదవ్ ,మధుసూదన్ , ఐ.అరుణ మరియు వైద్యాధికాశాఖ అధికారి ఎ. హేమలత, డాక్టర్ సుధాకర్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రామచంద్ర రావు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

రేషన్ పంపిణిపై ఫిర్యాదులు రాకూడదు

– కోర్టు కేసుల పట్ల సీరియస్‌గా ఉండాలి : జిల్లా కలెక్టరు

నంద్యాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్తః

రేషన్‌కార్డు దారులకు పంపిణి చేసే బియ్యంలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా సక్రమంగా బియ్యం సరఫరా చేసేలా శ్రద్ద తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ జిల్లాలోని తహాశీల్దార్‌లను అదేశించారు. శనివారం జేసి టి.నిశాంతితో కలిసి విడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంచార్జీ డిఆర్వో కామేశ్వర్‌రావు నంద్యాల, డోన్ ఆర్డీఓలు శ్రీనివాసులు, వెంకటరెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ అక్రమ రేషన్ గురించి నంద్యాల, బనగానపల్లె, ఆత్మకూరు ప్రాంతాల్లో వ్యతిరేక వార్తలు వస్తున్న నేపధ్యంలో అధికారులు సీరియస్‌గా వ్యవహరించాలన్నారు. చెంచుగుడెంలలో అర్హులందరికి రేషన్‌కార్డులు ఇప్పించాలన్నారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులకు సంబంధించి పెండింగ్‌లో వున్న 2540 దరఖాస్తులను ఈనెలాఖరులోగా విచారించి నమోదు చేయాలన్నారు. స్పందన కార్యక్రమంలో అధికంగా భూ తగాదా సమస్యలు సివిల్ సప్లయి, రెవిన్యూకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. భూ రికార్డుల సవరణ చుక్కల భూముల సమస్యలు 22ఎ మ్యూటేషన్‌కు సంబంధించిన దరఖాస్తులపై తహాశీల్దార్‌లు క్షేత్రస్థాయిలో విచారణ

చేయాలని అదేశించారు. జిల్లాలో రీసర్వేకు సంబంధించి పెండింగ్ ఉండకూడదని ఇందకు సంబంధించి ల్యాండ్ అండ్ సర్వే ఏడి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టుకేసులపై తహాశీల్దార్‌లు ప్రత్యేక దృష్టిపెట్టి త్వరతగతిన పరిష్కరించి కంటెమ్ంట్ రాకుండా చుసుకోవాలని అధికారులను అదేశించారు.

అలా ప్రారంబించారు..ఇలా తీసేశారు..!

హాలహర్వి,ఏప్రిల్ 15,ప్రభాతవార్త :

వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని ప్రభుత్వం ఎంతో ఉన్నతమైన ఆశయంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అయితే అధికారులు, గ్రామ సర్పంచ్‌లు తూతూమంత్రంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి వెంటనే ఆ చలివేంద్రాలను తీసేసి ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారు. మండలంలోని చింతకుంట గ్రామంలో శనివారం ఈఓపిఆర్‌డి మల్లికార్జున,సర్పంచ్ సద్దాం హుసేన్‌లు స్థానిక బస్టాండ్‌లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. అధికారులు

చలివేంద్రం ప్రారంభించి వెళ్లిపోయిన వెంటనే సర్పంచ్ సద్దాం హుసేన్ ఆ చలివేంద్రాన్ని వెంటనే తీసేసి చలివేంద్రానికి సంబంధించిన సామాగ్రిని తీసుకెళ్లారు. చలివేంద్రం ప్రారంభించిన గంట వ్యవధిలోనే కుండలను తీసేశారు. చలివేంద్రం ఏర్పాటు కోసం ప్రభుత్వం సర్పంచ్‌లకు నిధులు కూడా కేటాయించింది. వేసవి కాలం పూర్తయ్యే వరకు ప్రతి గ్రామంలో చలివేంద్రాలు నిర్వహించి ప్రజల దాహార్తిని తీర్చాలని అధికారులు సర్పంచ్‌లకు ఆదేశిస్తే సర్పంచ్‌లు మాత్రం అధికారుల మాట లెక్కచేయకుండ చలివేంద్రాలను అలా ప్రారంభించి అధికారులు వెళ్లిన వెంటనే చలివేంద్రాన్ని తీసేస్తున్నారు. చలివేంద్రాల నిర్వహణ పేరుతో నిధులు డ్రా చేసుకుని స్వాహా చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. చలివేంద్రాలను తూతూమంత్రంగా నిర్వహించడంతో ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో చలివేంద్రాల నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

లోకేష్ పాదయాత్రకు నిరసన సెగ

తుగ్గలి,ఏప్రిల్ 15,ప్రభాతవార్త

యువగళం పేరుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రకు నిరసన సెగ తగిలింది. అంబేద్కర్ జయంతి రోజున నారా లోకేష్ దళితులను కించపరిచేలా మాట్లాడారని దళిత సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో దళిత సంఘాల నాయకులు,ప్రజలు కలిసి తుగ్గలి మండలం శభాష్‌పురం గ్రామంలో నారా లోకేష్

పాదయాత్రకు వస్తున్నారన్న సమాచారం తెలుసుకుని వారు శభాష్‌పురం గ్రామంలో నుండి నల్ల జెండాలతో నారా లోకేష్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేస్తూ దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన నారా లోకేష్ దళితులకు క్షమాపణ చెప్పాలంటూ పాదయాత్ర వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో కాసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అప్రమత్తమైన పోలీసులు దళిత సంఘాల నాయకులను పాదయాత్ర వైపు వెళ్లకుండ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ ప్రశాంత వాతావరణం నెలకొంది.

పదవ తరగతి పరీక్షల్లో 327 మంది విద్యార్థులు గైర్హాజరు

కర్నూలు విద్య, ఏప్రిల్ 15, ప్రభాతవార్తః జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు 327 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. జిల్లాలోని 29,579 మంది విద్యార్థిని విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా, శనివారం జరిగిన పరీక్షకు 29,252 మంది విద్యార్థుని విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 327 మంది గైర్హాజరయ్యారు. ఈపరీక్షలను పర్యవేక్షించడానికి జిల్లా పరీక్ష పరిశీలకులు 7, కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి వారు 6, ఫ్లయింగ్‌స్క్వాడ్‌లు 43 కేంద్రాలు, పర్యవేక్షించారని ఎటువంటి మాల్ ప్రాక్టిస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి కర్నూలు వారు తెలిపారు.

పదవ తరగతి సోషల్ పరీక్షలో 254 మంది విద్యార్థులు గైర్హాజరు

నంద్యాల విద్య,ఏప్రిల్ 15, ప్రభాతవార్తః జిల్లాలో పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో శనివారం ప్రశాంతంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మద్య పరీక్షలు సజావుగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ తెలిపారు. జిల్లాలో 125 పరీక్ష కేంద్రాల్లో 22,797 విద్యార్థులకు గాను, 22,543 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 98.88 శాతం పరీక్షలు రాశారు. 254 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. డిఇఒ 8 పరీక్షా కేంద్రాలను, 5 ఫ్లయింగ్‌స్క్వాడ్ టీమ్‌లు 32 పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమస్యాత్మక కేంద్రాల్లో సిట్టింగ్‌స్క్వాడ్‌లను ఏర్పాటుచేసి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు. పదవతరగతి పరీక్షలు 99 శాతం పూర్తి అయ్యాయని మిగిలింది సోమవారం సంస్కృత పరీక్ష రాసేందుకు విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని అధికారులకు, చీఫ్‌లు, డిపార్టుమెంట్లు, ఇన్విజిలెటర్లు కృషిచేశారని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ ఇచ్చిన సూచనలు, అదేశాలు పాటించడంతో పరిస్థితులు ఈఏడాది ప్రశాంతంగా జరిగేందుకు దోహదపడ్డాయని జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ పేర్కొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

కర్నూలు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేసి మహిళలకు ఆదాయం పెంపొందించేలా చూడాలని సెర్ప్ ముఖ్యకార్యనిర్వహణాధికారి యండి.ఇంతియాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం నగరంలోని స్వయం సహాయక సంఘాల ద్వారా నడపబడుచున్న డ్వాక్రా బజార్లను, పసుపు, కారం పొడి తయారు చేసే మిషన్ యూనిట్ లను సెర్ప్ ముఖ్యకార్యనిర్వహణాధికారి యం డి ఇంతియాజ్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సందర్శించి పరిశీలించారు. సెర్ప్ ముఖ్యకార్యనిర్వహణాధికారి యండి.ఇంతియాజ్ మాట్లాడుతూ కర్నూలు నగరంలో సుజాత అనే లబ్ధిదారురాలిచే నడపబడుచున్న పసుపు, కారం పొడి తయారు చేసే మిషన్ యూనిట్ కేంద్రాన్ని సందర్శించడం జరిగిందన్నారు. ఇలాంటి స్కీం ను మహిళలు అందరూ ముందుకు వచ్చి సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా నడపబడుచున్న కలెక్టర్ కార్యాలయంలోని డ్వాక్రా బజార్ ను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యతో కలిసి పరిశీలించడం జరిగిందని స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రతి ఒక్కరు కొనుగోలు చేసి మహిళలకు ఆదాయ మార్గాలను చూపిస్తూ ప్రోత్సహించాలని, మహిళలకు ప్రభుత్వం వివిధ బ్యాంకు లోన్లు మంజూరు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం ఇస్తున్నందున మహిళలు స్వయంగా వివిధ యూనిట్స్ పెట్టుకునే విధంగా ప్రోత్సాహించాలన్నారు. ఈ డ్వాక్రా బజార్ నందు సేంద్రియ ఎరువుల ద్వార పండించబడిన నాణ్యత కలిగిన చిరుధాన్యాలు ప్రతి ఒక్కరు ఆరోగ్యం సంరక్షించుకోవడానికి వినియోగించుకోవాలన్నారు.

స్వయం సహాయక సంఘాల ద్వారా నడపబడుచున్న సి.క్యాంపు సెంటర్ లోని డ్వాక్రా బజార్ ను సందర్శించి మహిళలతో మాట్లాడుతూ స్వయం సహాయక మహిళలకుప్రభుత్వం వివిధ రుణాలు మంజూరు చేసుకోవడానికి అవకాశం ఇస్తునందున మహిళలు స్వయంగా వివిధ రకాల యూనిట్స్ పెట్టుకునే విధంగా ప్రోత్సాహించాలని, నిన్నటి రోజున ప్రభుత్వం ప్రతి మహిళకు 15 లక్షలు పర్సనల్ లోన్ మంజూరు చేయడానికి ఒప్పందం కుదర్చుకున్నదాన్ని దీనిని ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఏ అధికారులను ఆదేశించారు. మహిళలు తయారు చేసిన తడకనపల్లె కోవా చాలా బాగుందని ఇంత మంచి రుచికరమైన కోవాను అందంగా ప్యాక్ చేసి ఇతర ప్రాంతాలకు కూడా సరఫరా చేసి విక్రయించేలా ప్యాకింగ్ చేయాలని అవసరమనుకుంటే అధునాతన ప్యాకింగ్ మిషన్ ను మీకు రుణముగా ఇప్పిస్తామన్నారు, మహిళలు తయారుచేసిన కొవ్వొత్తులను, జ్యూట్ బ్యాగ్స్ ను, ఫినైల్స్, రెడీమేడ్ దుస్తులను పరిశీలించి చాలా బాగా తయారు చేశారు మీరు బ్యాంకు ద్వారా వ్యక్తిగత రుణాలు పొంది వ్యాపారాలను అభివృద్ధి పరచుకోవాలని మహిళలకు సూచించారు.వీరి వెంట పథక సంచాలకులు డిఆర్డిఏ వైకెపియం వెంకట సుబ్బయ్య, ఎపిడి శ్రీధర్ రావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సీత బాయి, డిపియం(లైవ్లీ హుడ్స్) నర్సమ్మ, డిపియం ఫైనాన్స్ అబ్దుల్ రెహ్మాన్, వైకెపి సిబ్బంది, మహిళలు తదితరులు ఉన్నారు.

నారా లోకేష్ పాదయాత్రతో టిడిపిలో కొత్త జోష్

(మొదటి పేజీ తరువాయి) : యువనేత నారా లోకేష్ స్పందిస్తూ : టిడిపి ప్రభుత్వ హయాంలో జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి తాగునీరు అందించే పథకానికి శ్రీకారం చుడతామన్నారు. 30శాతం పనులు పూర్తయ్యాక ప్రభుత్వం మారిపోయిందని వైసిపి అధికారంలోకి వచ్చాక పథకానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకుండ పనులను నిలిపి వేసిందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంటింటికి కొళాయి పథకాన్ని పూర్తి చేస్తామన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో సోలార్ అధారిత పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మద్యాహ్నం పాదయాత్ర 12గంటలకు శభాష్‌పురం గ్రామానికి ఆనుకుని ఉన్న పెద్దకొండ వద్దకు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన విశ్రాంతి స్థావరానికి చేరుకుంది. రాంపల్లి క్రాస్ రోడ్డు వద్ద పాదయాత్ర ముగిసింది. మద్యాహ్నం భోజనం అనంతరం జిజి రాళ్ల క్రాస్ రోడ్డు వద్ద సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించారు. సర్పంచ్‌లకు గ్రామ పంచాయతీలో ఎలాంటి నిధులు లేవని అధికారులు కూడా లేకుండా చేశారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ ఖాతాల్లో నిధులు లేక గ్రామాల్లో అభివృద్ధి అడుగంటి పోయిందని నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు.

ఆ స్థలంపై ..రగడ, రబస ఎందుకు..!?

(మొదటి పేజీ తరువాయి) : రాజకీయ వత్తిళ్ళతో మున్సిపల్ అధికారులను, పోలీస్ సిబ్బందిని అడ్డుపెట్టుకొని ఆప్రాంతంలో అక్రమ కట్టడం సమంజసం కాదని దీనిపై హైకోర్టుకు వెళ్లి విషయాన్ని తేల్చుకుంటామని ఆయన తెలిపారు. సంఘటన స్థలంలో సిఐ ప్రభాకర్‌రెడ్డి చేరుకొని ఇరువర్గాల వారిని సర్ధిచెప్పి అక్కడి నుంచి పంపివేశారు. అనంతరం మున్సిపల్ అధికారులు అక్కడికి వచ్చి మాస్థలంలో పనులు జరుగుతుంటే పలువురు అభ్యంతరం చేయడంతో పోలీసుల సమక్షంలో పనులు చేస్తున్నారు. ఈవిషయంపై మున్సిపల్ కమిషనరును ప్రశ్నించడానికి వెళ్లితే అక్కడ లేరు ఫోన్‌లో సంప్రదిస్తే స్విచ్చాప్ చేసుకున్నారు. బుధవారం వరకు సెలవులో వెళ్తున్నట్లు అధికారులకు సమాచారం పంపినట్లు తెలుస్తోంది. ఈసంఘటనపై నంద్యాల డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డిని ప్రభాతవార్త వివరణ అడగ్గా అక్కడ ఎలాంటి అల్లర్లు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్ అధికారులు కూడ తమ దృష్టికి తెచ్చారని మున్సిపల్ కమిషనర్ వైరల్ ఫివర్‌తో బాధపడుతున్నారని పేర్కొన్నారు.

రమణీయం శ్రీ కట్టెల తిప్పన్న తాత రథోత్సవం

ఆస్పరి,ఏప్రిల్ 15,ప్రభాతవార్త :
మండల పరిధిలోని చిగిలి గ్రామంలో వెలుగొందుతున్న శ్రీ కట్టెల తిప్పన్న తాత రథోత్సవం మంగళవారం రమణీయంగా అంగరంగ వైభవంగా జరిగింది. శనివారం ఉదయం స్వామి వారి ఆలయంలో పూజారులు ధనుంజయ స్వామి,శ్రీనివాస స్వామి, తిప్పయ్య స్వామిల ఆధ్వర్యంలో గంగపూజ,ఆకుపూజ, కుంకుమార్చన, పుష్పాభిషేకం, మహామంగళారతి తదితర పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ప్రభోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం 6.30గంటలకు శ్రీ కట్టెల తిప్పన్న తాత ఉత్సవ విగ్రహాన్ని రథంలో కూర్చోబెట్టి జనసందోహం మధ్య రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ రథోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలు బిణిగేరి,నగరూరు,శంకరబండ,హాలిగేర,తంగరడోన తదితర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. జాతర ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ వరప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ,ఎంపిటిసి రాధాకృష్ణ,వైసిపి నాయకులు మునిస్వామి, హనుమంతు,టిడిపి నాయకులు రామచంద్రారెడ్డి,చంద్ర శేఖర్,ప్రభాకర్ నాయుడు,వేణు,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోండి

కోవెలకుంట్ల,ఏప్రిల్ 15,ప్రభాతవార్త: రైతులు తమ పొలాల్లో ఉన్న సారమెంత అనేది తెలుసుకోవడానికి ఖచ్చితంగా భూసార పరీక్షలు చేయించుకోవాలని సంజామల ఎఒ సుదాకరరెడ్డి చెప్పారు. శనివారము తన కార్యాలయంలో భూసార పరీక్షలపై సిబ్బంది,రైతులకు అవగాహణ కల్పించారు. అనంతరము మట్టి నమూనాలను ఎఒ పరిశీలించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ ప్రతి రైతు పొలాల్లోని మటిట్ట నమూనాలను తీసకుని వచ్చిన భూసార పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. శనివారము రోజున 20మట్టి నమూనాలను సేకరించామని చెప్పారు.వీటిని కర్నూలుకు పంపించామని ఎఒ చెప్పారు.

అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రిదే

– వైసిపి యువజన నాయకులు కె.విఖ్యాత్‌రెడ్డి

కల్లుదేవకుంట(మంత్రాలయం),ఏప్రిల్ 15,ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎటువంటి అవినీతికి తావులేకుండా ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైసిపి యువజన నాయకులు కె.విఖ్యాత్‌రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో మానమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు.ఎవరైనా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు రాకుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.సంక్షేమ పథకాలను వివరిస్తూ జగనన్న స్టిక్కర్‌ను ఇంటికి అతికించారు.రాబోయే ఎన్నికలలో కూడా జగన్‌మోహన్‌రెడ్డికి ఓటువేసి గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎసంజీవప్ప, బఎసయ్య, వీరేష్,నాగన్న, సుధాకర్,జేమ్ ్స, నరసన్న, భీమయ్య, ప్రభాకర్,జయరాజు,సంసోన్ తదితరులు పాల్గొన్నారు.

గార్గేయపురంలో చలివేంద్రం ఏర్పాటు

కర్నూలు రూరల్,ఏప్రిల్ 15,ప్రభాతవార్త : మండలంలోని గార్గేయపురం గ్రామంలో ప్రధాన కూడలి దిగువపాడు గ్రామానికి వెళ్లే దారిలో చలివేంద్రం ఏర్పాట్లు చేసి శనివారం ప్రారంభించారు. ఏప్రిల్ నెలలో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదైనందువలన దిగువపాడు,మాస్ పేట,కలమందల పాడు,చౌట్కూరు,మిడుతూరు గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు,మహిళలకు,వృద్దులకు,పాఠశాల,కళాశాల విద్యార్థులకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దిగువపాడు గ్రామానికి వెళ్లే రోడ్డు వెంబడి పూర్వం నుండి బావి సౌకర్యం ఉన్నందున ప్రయాణికులు ఇక్కడ ఎక్కువగా బస్సుల కోసం ఎదురు చూస్తుంటారని వారి ఇబ్బందులను గమనించిన గ్రామ పెద్దలు,వైసిపి సీనియర్ నాయకులు ఏసేపు,సురేష్‌లు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ పురుషోత్తం,గ్రామ విఆర్ఓ మధుకృష్ణ,గ్రామస్తులు పాల్గొన్నారు.

మట్టిపరీక్షాపై మండల స్థాయి శిక్షణ ఇచ్చారు

పగిడ్యాల, ఏప్రిల్ 15,ప్రభాతవార్త : వ్యవసాయ కమీషనర్ ఆదేశాలమేరకు పగిడ్యాల గ్రామంలోని పగిడ్యాల -1, రైతు బరోసా కేంద్రం నందు నేల ఆరోగ్యం, మట్టి పరీక్షపై శనివారం మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయశాఖ అధికారి పి. విజయజ్యోతి కుమార్ మాట్లడుతూ మట్టినమూనాలను ఏ విధంగా సేకరించాలి మట్టి పరీక్షల వలన రైతులకు కలిగే లాభాలను వివరించారు. ప్రతి ఏటా ఒకే పంట సాగు చేసి నష్టపోకుండా భూసార పరీక్షల అధారంగా పంటలు సాగుచేసుకువాలన్నారు. అదేవిధంగా భూసార పరీక్షల అధారంగా సమతుల్యంగా ఎరువలను వినియోగం ద్వారా పెట్టుబడి తగ్గించుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామాల వ్యవసాయ సహాయకులు హజరు కావడం జరిగింది.

కష్టపడి కాకుండ ఇష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు

– విఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు వాల్మీకి రామాంజనేయులు

ఆలూరు,ఏప్రిల్ 15,ప్రభాతవార్త : పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని విఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు వాల్మీకి రామాంజనేయులు అన్నారు. శనివారం మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలోని శ్రీ కృష్ణ దేవరాయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు కరస్పాండెంట్ సి ప్రగతి ఆధ్వర్యంలో విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు వాల్మీకి రామాంజనేయులు,సర్పంచ్ మోహన్‌రాజులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు, పాఠశాల,గురువులకు పేరుప్రతిష్టలు తేవాలని సూచించారు. అలాగే విజ్ఞాన ప్రదర్శన వల్ల విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా విజ్ఞాన ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి జిల్లా కార్యదర్శి మోక మల్లయ్య,మాజీ సొసైటీ డైరెక్టర్ కటారు కొండ ప్రసాద్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జనం పై తేనెటీగల దాడి

– తీవ్ర ఇబ్బందులకు గురైన నాయకులు,జనం

బేతంచెర్ల,ఏప్రిల్15,ప్రభాతవార్త: మండల పరిధిలోని సీతారామాపురం మెట్ట నుంచి గ్రామంలోకి రూ.2.80కోట్లతో వేసిన డబుల్ రోడ్డును రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించి గ్రామంలోని బహిరంగ సభ వరకు పాదయాత్ర చేపట్టారు.మధ్యలో పొలాల గట్టున చెట్లకు ఉన్న తేనెటీగలు ఒక్కసారిగా చుట్టుముట్టలుగా జనాల పై దాడికి దిగాయి.దీంతో జనాలు,నాయకులు,విలేకరులు తేనెటీగల బారినపడ్డారు.పలువురు మహిళలు తేనెటీగల దాడితో రోడ్డు పై పడిపోయారు.ఎట్టకేలకు కాన్వాయ్‌లోని జీపుల్లో బేతంచెర్ల ప్రభుత్వ వైద్యశాలకు కొందరు బాధితులను తరలించారు.మరికొందరు వివిధ వాహనాల్లో వైద్యశాలకు వెళ్లి చికిత్స తీసుకున్నారు.నాయకులకు సైతం తేనెటీగల దాడి తప్పలేదు.ఆర్థిక మంత్రికి మాత్రం అంగరక్షకులు,అభిమానుల రక్షణ కవచంతో తృటిలో తేనెటీగల దాడి నుండి బయపడ్డారు.ఎట్టకేలకు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పాదయాత్రతో బహిరంగ సభకు చేరుకున్నారు.

గూడూరులో చలి వేంద్రం ప్రారంభం

ఁగూడూరు,ఏప్రిల్ 15, ప్రభాతవార్త ఃి తిమ్మగురుడు జాతరను పురస్కరించుకొని గూడూరులో శనివారం నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో వడ్డే నగేష్,చరణ్‌కుమార్ లు చలివేంద్రంను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు నరసింహులు,డోన్ అధ్యక్షుడు ఉస్సేన్‌పీరాలు హజరయ్యారు. ఈ సందర్భంగా వడ్డే నగేష్ మాట్లాడుతూ బాలకృష్ణ అభిమానుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో సామాజిక సేవలు చేపడుతున్నామన్నారు. స్వచ్ఛంద సేవా కార్యమ్రాలను విరివిగా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెట్టు కింద మద్దిలేటి,చిన్న బతకన్న,టి.కిశోర్‌వర్మ,మాధవస్వామి,రామానాయుడు,టీచర్ నాగరత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిరైతు భూసార పరీక్షలు చేయించుకోవాలి

–మండల వ్యవసాయాధికారి గణేష్

చిలకలడోన(మంత్రాలయం),ఏప్రిల్ 15,ప్రభాతవార్త:మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులందరూ తప్పకుండా భూసార పరీక్షలు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి జీరా గణేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చిలకలడోన గ్రామంలో నేల ఆరోగ్యము,మట్టి పరీక్షపై మండలస్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర ్భంగా ఆయన మట్లాడుతూ రైతులు మట్టి పరీక్షలు చేయించుకోవడం ద్వారా మట్టిలో ఏఏ పోషకాలు ఎంత మోతాదులో ఉన్నాయో తెలుసుకోవచ్చున్నారు.అదేవిధంగా భూమి ఆరోగ్యస్థితి,నీటినిల ్వ స్థితిని కూడా తెలుసుకోవచ్చున్నారు. భూమిని బట్టి ఎంత మోతాదులో ఎరువులు వాడవచ్చో తెలుస్తుందని సూచించారు.మట్టి పరీక్ష వలన పెట్టుబడి కూడా తగ్గించుకోవచ్చున్నారు.రైతులు విచక్షణా రహితంగా ఎరువులు,క్రిమి సంహారక మందులు వాడడం ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.అలాకాకుండా మట్టి పరీక్షకు అనుగుణండా ఎరువులు వాడాలన్నారు.అనంతరం సిబ్బ ందికి పొలంలో మట్టిని సేకరించే విధానాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఒలు నరసింహుడు,రేఖామాధురి,వ్యవసాయ సలహా మండలి సభ్యులు అశ్వత్థామరెడ్డి, ఆయా గ్రామాల విఏఏలు,విహెచ్‌ఏలు,ఎంపిఈఒలు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

స్వచ్ఛంధంగా జగనన్న పథకాలకు ప్రజలు మద్దతు

నందికొట్కూరు,ఏప్రిల్ 15,ప్రభాతవార్త: అహర్నిశలు ప్రజల సంక్షేమ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు స్వచ్ఛంధంగా ఆయనకు మద్దతు పలుకుతున్నారని పట్టణంలోని 1వ వార్డు కౌన్సిలర్ కె.చిన్నరాజు తెలిపారు. శనివారం శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆదేశాల మేరకు గడపగడపకు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వారి అనుమతితో సి.యం.స్టిక్కర్లను అతికించారు. గత ప్రభత్వంలో నిజమైన అర్హులకు పథకాలు అందక కార్యాలయాల చుట్టు తిరిగేవారని జన్మభూమి కమిటీ పేరుతో టి.డి,పి.వారికే దక్కేవని జగనన్న పాలనలో ప్రతి అర్హుడు లబ్ధి పొందాడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహసారథులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి రైతు పొలంలో మట్టి పరీక్షలు చేయించుకోవాలి

ఆస్పరి,ఏప్రిల్ 15,ప్రభాతవార్త : వ్యవసాయం చేసే ప్రతి రైతు నేల ఆరోగ్యం,మట్టి పరీక్షలను చేయించుకోవాలని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి,వైకాపా మాజీ మండల కన్వినర్ రామాంజనేయులు అన్నారు. శనివారం మండల పరిధిలోని శంకరబండలో రైతుభరోసా కేంద్రంలో నేల ఆరోగ్యంపై వ్యవసాయాధికారి మునెమ్మ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు భూమిలో ఉన్న మట్టి పరీక్షలు చేసుకుని అవసరమైన ఎరువులు ఉపయోగించుకోవాలన్నారు. రైతులకు వ్యవసాయాధికారులు అవగాహన కల్పించాలన్నారు. నాణ్యమైన విత్తనాలు విత్తితేనే అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు కొనే రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. ఎరువుల దుకాణ డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి రైతును ప్రోత్సహించాలని అలాకాకుండ నాసిరకం విత్తనాలు ఇస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

హొళగుంద,ఏప్రిల్ 15,ప్రభాతవార్త : మండల కేంద్రమైన హొళగుందలోని నాలుగు సెంటర్లలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఇంచార్జ్ ఎంఈఒ ఈరన్న,పదో తరగతి స్పెషల్ ఆఫీసర్ కరిబసప్ప,రమణయ్య,డాక్టర్ ఉస్మాన్,లక్ష్మీనారాయణలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ హొళగుందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెంటర్-ఎ నందు 150మంది విద్యార్థులకు గాను 148మంది విద్యార్థుల పరీక్షలు రాయగా ఇద్దరు గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్-బిలో 165మందికి గాను 162మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ముగ్గురు గైర్హాజరయ్యారని అలాగే కెజిబివి విద్యాలయంలో 140మందికి గాను 139మంది విద్యార్థులు పరీక్షలు రాశారని ఒకరు గైర్హాజరైనట్లు తెలిపారు. ఎంపిపిఎస్ కన్నడ మీడియం స్కూల్‌లో 109మంది విద్యార్థులకు గాను 107మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇద్దరు గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం 564మందికి గాను 556మంది విద్యార్థులు పరీక్షలు రాశారని 8మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

ప్రతి రైతు పొలంలో మట్టి నమూనా సేకరించి భూసార పరీక్షలు చేయాలి

దేవనకొండ,ఏప్రిల్ 15,ప్రభాతవార్త :ప్రతి రైతు పొలంలో మట్టి నమూనా సేకరించి భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయాలని డిఆర్‌ఓ ఏఒ మాధురి,వ్యవసాయ అధికారి సురేష్‌బాబులు సూచించారు. శనివారం సిఎల్‌ఆర్‌సి భవనంలో మట్టి నమూనా సేకరణ-భూసార పరీక్షలపై ఆర్‌బికె సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఆర్‌బికె గ్రామ పరిధిలో వారి టార్గెట్‌ల ప్రకారం రైతుల పొలాల్లో మట్టి నమూనాను సేకరించి డివిజనల్ అగ్రిల్యాబ్ నందు భూసార పరీక్ష చేసి రైతులకు జూన్ మాసం లోపు పరీక్ష ఫలితాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఆర్‌బికె పరిధిలో ఉన్న సిబ్బందికి మట్టి పరీక్ష ఏ విధంగా తీయాలో ప్రత్యక్షంగా తీసి చూపించడం జరిగిందని తెలిపారు. భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా రైతులకు అవసరమయ్యే ఎరువులను ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఒలు యోగేంద్ర,జయరాం,విఏఏలు,విహెచ్‌ఏలు, ఎంపిఈఒలు,రైతులు పాల్గొన్నారు.

మట్టి నమూనా పరీక్షలు తప్పనిసరి

హాలహర్వి,ఏప్రిల్ 15,ప్రభాతవార్త : రైతులు మట్టి నమూనా పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలని ఏఒ శివశంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన హాలహర్విలో రైతుల పొలాల్లో మట్టి నమూనా పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మట్టి నమూనా పరీక్షలు చేసుకోవడం వల్ల మట్టిలో పోషక విలువలు తెలుస్తాయని అన్నారు. పోషక విలువలు బట్టి పంటలు సాగు చేయడం, ఏ మోతాదులో మందులు,ఎరువులు వాడాలో తెలుస్తుందన్నారు. అలాగే పంటకు వ్యాప్తి చెందే తెగుళ్ల నివారణకు కూడా ఎలాంటి మందులు వాడాలో తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ముఖ్యంగా రైతులు ప్రతి ఏటా పంట మార్చిడి చేస్తే పంటకు ఎలాంటి తెగుళ్లు వ్యాప్తిం చెందవని తెలిపారు. పంట మార్పిడి వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. అలాగే రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడాలని సూచించారు. ప్రతి గ్రామంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా పంటల సాగులో సలహాలు,సూచనలు తెలుసుకోవాలని ఆయన తెలిపారు. పంట సాగు చేసిన ప్రతిరైతు పంటనమోదు కూడా తప్పక చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ రేష్మ,వెంకటలక్ష్మి,మనోజ్,గురుస్వామి తదితరులున్నారు.

మట్టి నమూనా పరీక్షలు తప్పనిసరి

ఆదోని రూరల్,ఏప్రిల్ 15,ప్రభాతవార్త : ప్రతిరైతు తమ పొలంలో మట్టి నమూనా పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా వ్యవసాయ సంచాలకులు ఎం గిరీష్,జిల్లా వనరుల కేంద్రం నుండి వ్యవసాయ అధికారి బి శశిధర్‌రెడ్డిలు అన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ కార్యాలయం నందు మండల వ్యవసాయాధికారి పాపిరెడ్డి ఆధ్వర్యంలో పొలంలో మండల స్థాయి భూసార పరీక్ష,మట్టి నమూనాలు సేకరించు విధానంపై ఆర్‌బికె సిబ్బంది,వ్యవసాయ సహాయకులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 2023-24ఖరీఫ్ సీజన్‌లో భాగంగా రైతులు ఈ ఏడాది భూసార పరీక్షలు చేయించాలన్నారు. భూసార పరీక్షలపై రైతులకు ప్రత్యే క అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు భూసార పరీక్షలు చేసుకోవడం ద్వారా ఎంత మోతాదులో ఎరువులు,మందులు వాడాలో తెలుస్తుందన్నారు. ప్రతి రైతు కూడా వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. వ్యవసాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి,మండల స్థాయి,గ్రామస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 37ఆర్‌బికెలకు సంబంధించిన వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ముగిసిన 10వ తరగతి పరీక్షలు -7మంది గైరుహాజరు

కోవెలకుంట్ల,ఏప్రిల్ 15,ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన 10వ తరగతి పరీక్షలు శనివారముతో ముగిశామని పరీక్షల ప్లానింగ్ అదికారి మనోహరరెడ్డి చెప్పారు.శనివారము సోషియల్ పరీక్ష జరుగుతుండగా ప్లానింగ్ అదికారి మనోహరరెడ్డి పట్టణంలోని బాలికల పాటశాల,సెంట జోషప్‌పాఠశాల, ప్రభుత్వం పాఠశాల్లో జరుగుతున్న పరీక్షల విదానమును తనికీ చేశారు ఈసందర్భముగా ఈ ప్రాంతములో పరీక్షలు ముగివాయని చెప్పారు. అయితే శనివారమే కోవెలకు

వైకాపా పార్టీ ప్రజల్లో ఆదరణ కోల్పోయింది

:- యువగళం పాదయాత్రకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

:- తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జునచౌదరి,మాజీ టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్

ఆలూరు,ఏప్రిల్ 15,ప్రభాతవార్త : వైకాపా పార్టీ రాష్ట్ర ప్రజల్లో ఆదరణ కోల్పోయిందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జునచౌదరి,మాజీ టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్‌లు అన్నారు. శనివారం జిల్లాలోని పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం శభాష్‌పురం గ్రామంలో జాతీయ నాయకులు నారా లోకేష్ బాబు చేస్తున్న యువగళం పాదయాత్రలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న యువగళం పాదయాత్రకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. రానున్న 2024ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించుకోవాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రామచంద్రనాయుడు,తెదేపా నాయకులు గుర్రం అనిల్,హోళగుంద మాజీ మండల కన్వినర్ ఈరన్నగౌడ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసిన ఆదోని సబ్ కలెక్టర్

ఆదోని రూరల్,ఏప్రిల్ 15,ప్రభాతవార్త : నూతన జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యను ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యకి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డివిజన్‌లోని నవరత్నాలు,సంక్షేమ పథకాలు,రీ సర్వే,ఆదోని ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పంచాయతీ పన్నులో మినహాయింపు ఇవ్వండి

మద్దికెర,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : పంచాయతీ పన్నులో మినహాయింపు ఇవ్వాలని నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు వీరేంద్ర, రాము,రామాంజనేయులు,సత్యనారాయణలు అన్నారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో ఉన్న కృష్ణయ్యకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన మద్దికెరలో ఉన్నటువంటి నాయిబ్రాహ్మణ సేవాసంస్థ వారు కులవృత్తిని నమ్ముకుని గ్రామంలో జీవనాధారం పొందుతున్నారన్నారు. అయితే ప్రస్తుతం పంచాయతీ పాలక వర్గం వారు పన్ను కట్టమని వేధిస్తున్నారన్నారు. గతంలో ఎప్పుడు కూడా పన్ను వసూలు చేయలేదని చాలీచాలని జీవనోపాధి పొందుతున్న తమను పన్ను కట్టమని వేధించడం సమంజసం కాదన్నారు. అలాగే పంచాయతీ కాంప్లెక్స్ నిర్మించినప్పటికీ ఇప్పటివరకు మా యొక్క వృత్తి వారికి ఒక కాంప్లెక్స్‌ను కూడా కేటాయించకపోవడం చాలా దౌర్భాగ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

2024లో మోడీని గద్దె దించి దేశాన్ని కాపాడుకుందాం

ఆదోని రూరల్,ఏప్రిల్ 15,ప్రభాతవార్త : ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న మోడి ప్రభుత్వాన్ని 2024ఎన్నికల్లో గద్దె దించి దేశాన్ని కాపాడుకుందామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె వెంకటేశులు,మండల కార్యదర్శి కె లింగన్న,సిపిఐ మండల కార్యదర్శి బసాపురం గోపాల్‌లు అన్నారు. శనివారం మండల పరిధిలోని బసాపురం,చిన్న హరివాణం,చిన్న గోనెహాల్,హనవాలు,మదిరె గ్రామాల్లో ప్రచార భేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి వర్గ సభ్యులు నరసప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం కుంటు పడిందన్నారు. ప్రతివ్యక్తి గొంతెత్తి కేంద్రప్రభుత్వ దుర్మార్గాలను నిలదీసి అడగాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మోడీ,అమిత్ షా నాయకత్వంలో బిజెపి,ఆర్ఎస్ఎస్ కలిసి ప్రజల మధ్య చిచ్చుపెడుతుందన్నారు. మరోవైపు ఆదాని,అంబాని అడుగులకు మడుగులు వత్తుతూ దేశ సంపదను వారికి దోచిపెడుతున్నారన్నారు. ప్రత్యేకహోదా,పోలవరం నిధులు,రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్యాకేజీ ఇలా చెప్పుకుంటూ పోతే మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి పెద్ద ద్రోహం చేసిందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రాంతీయ పార్టీలు,దేశంలో ఉన్న మానవతావాదులు,అభ్యుదయవాదులు మేల్కోవాలని వారు పేర్కొన్నారు. ఈ నెల 14నుండి 30వ తేదీ వరకు జరిగే ప్రచార భేరి పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తిక్కప్ప,చిన్న తిక్కన్న,నరసప్ప,గోవిందు,రామప్ప,ఉలిగేష్,సిపిఐ నాయకులు రామలింగ,రంజిత్‌కుమార్‌గౌడ్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని హవన్నపేట,మరాఠిగేరి తదితర గ్రామాల్లో సిపిఐ,సిపిఎం పట్టణ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబు,సిపిఎం నాయకులు పిఎస్ గోపాల్,లక్ష్మన్న,సిపిఐ నాయకులు లక్ష్మీనారాయణ,వెంకన్న,హుసేని,కల్లుబావి రాజు,షేక్షావలి,భాష, సిపిఎం నాయకులు తిప్పన్న,వీరేష్ తదితరులున్నారు.

బిజెపి హటావో-దేశ్‌కి బచావో

పత్తికొండ,ఏప్రిల్ 15,ప్రభాతవార్త : బిజెపి హటావో..దేశ్‌కి బచావో..అని సిపిఐ,సిపిఎం నాయకులు అన్నారు. శనివారం మండల పరిధిలోని నలగొండ్డి,దేవనబండ,అటికెలగుండు గ్రామాల్లో సిపిఐ,సిపిఎం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మోడీ నుండి దేశాన్ని రక్షించాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని గ్రామగ్రామాన ప్రచార పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల స్థాయి శిక్షణ కార్యక్రమం

మద్దికెర,ఏప్రిల్ 14,ప్రభాతవార్త : రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ప్రతి ఆర్‌బికె నందు విధులు నిర్వహించే వీఏఏ,వీహెచ్‌ఏలకు మరియు ఎంపికఈఓలకు మట్టి నమూనా పరీక్షలపై మండల స్థాయి అవగాహన కార్యక్రమం శనివారం మద్దికెరలోని ఆర్‌బికె-2నందు ఏఓ హేమలత అధ్యక్షతన జరిగింది. మాస్టర్ ట్రైనర్ వీఏఏ జాకీర్ ఆధ్వర్యంలో వ్యవసాయ సహాయకులందరికి భూసార పరీక్ష కోసం మట్టినమూనా తీయడం మీద శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి నమూనాలను సేకరించడం మట్టి నమూనాను సేకరించాల్సిన పద్ధతులను శిక్షణ సిబ్బందికి తెలియజేయడం జరిగింది. భూసార పరీక్షలు చేసుకోవడం వల్ల రైతులకు ఉపయోగాల గురించి తెలియజేశారు. మద్దికెర గ్రామ పొలం నందు ప్రత్యేకంగా వారితో నమూనా తీయించి నమూనా సేకరించు విధివిధానాలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భోజరాజు,గ్రామ వ్యవసాయ,ఉద్యాన వన సహాయకులు,ఎంపికఈఓలు పాల్గొన్నారు.

ప్రభుత్వ అధికార దుర్వినియోగాన్ని న్యాయవాదులే అడ్డుకోవాలి

కర్నూలు న్యూసిటి, ఏప్రిల్ 15, ప్రభాతవార్తః

ప్రభుత్వ అధికార దుర్వినియోగాన్ని న్యాయవాదులే అడ్డుకోవాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ రెప్పలా నాదేండ్ల మనోహర్ అన్నారు. అక్రమ కేసుల నుంచి జన సైనికులు వీర మహిళలను, నాయకులను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత అడ్వకేట్లు తీసుకోవాలన్నారు. లా నేస్తం కింద న్యాయవాదులకు ఇచ్చే సహాయం గురించి వైసీపీ గొప్పలు చెబుతోందన్నారు. న్యాయవాదులకు చేసే సాయం ప్రభుత్వ ప్రకటనల కోసం ఖర్చుచేసే సొమ్ముకంటే చాల తక్కువ అన్నారు. జనసేన పార్టీ రాయలసీమ ప్రాంత లీగల్‌సెల్ సమావేశం శనివారం కర్నూలు నగరంలోజరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన నాదేండ్ల మనోహర్ పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ సమయం నుంచి లాయర్లు రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. సమాజానికి తమ వంతు మంచి చేయాలనే తపనతో న్యాయవాదులు రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనేవారు. విదేశాలతో పాటు మన దేశంలో న్యాయవాదులు ప్రజా పోరాటాలు చేసి మంచి నాయకులుగా గుర్తింపు తెచ్చుకు న్నారన్నారు. వైసీపీ వారికి వైసీపీ అధ్యక్షుడెవరో వారికే తెలియదన్నారు. వైసీపీకి విజయమ్మ రాజీనా మా చేస్తున్నారనే వార్తను సోషల్ మీడియాలో పార్వర్డ్ చేసినందుకు కర్నూలు జిల్లాకు చెందిన జనసైని కుడిని అక్రమంగా అరెస్టుచేసి కొట్టారన్నారు. చివరికి ఆ మాట నిజమైందన్నారు. స్థానిక సంస్థల ఎన్నిక ల్లో కనీసం నామినేషన్లు కూడ వేయనివ్వలేదని పోలీసులే మన అభ్యర్థులను నిర్భదించారని పేర్కొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నంద్యాల క్రైం, ఏప్రిల్ 15, ప్రభాతవార్తః నంద్యాల శివారులోని అయ్యలూరు మెట్ట సమీపంలో గుర్తుతెలియనివ వాహనం ఢీకొని వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందారు. నంద్యాల నుండి గిద్దలూరు వెళ్లె ఫోర్‌వీలర్ వాహనం మోటార్‌బైక్‌ను ఢీకొనడంతో మృతిచెందారు. మృతుని అనవాలు తెలియాల్సి వుంది. సంఘటన జరిగిన స్థలానికి ఎస్ఐ నాగరాజు, ఎఎస్ఐ రామకృష్ణ వెళ్లి ప్రమాదంపై పరిశీలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

దొరికిన శిశువును సి క్యాంపు శిశుగృహంలో ఉంది

– గుర్తించి తీసుకెళ్లండి

కర్నూలు విద్య, ఏప్రిల్ 15, ప్రభాతవార్తః గత మూడు రోజుల క్రితం నంద్యాల జిల్లా బేతంచెర్ల ప్రభుత్వ ఆసుప త్రి ప్రాంగణంలో ఏవరో గుర్తుతెలియని వ్యక్తి మోటార్‌సైకిల్‌పై వచ్చి మూడు రోజుల చిన్నారిని గోనెసంచిలో మూటకట్టి అక్కడ విడిచి వెళ్లడడం జరిగింది. ఆ సమయంలో డ్యూటిలో ఉన్న డాక్టరు 1098కి కాల్‌చేసి సమాచారం ఇచ్చారు. ఐసిడిఎస్ అధికారులు, అంగన్‌వాడీ వర్కర్లు పోలీసులకు సమాచారం ఇచ్చి ఆ పాప శ్రీలేఖను పోలీసులకు అప్పగించారు. వారు కర్నూలులో వున్న చైల్డ్ వేల్ఫేర్ కమిటీని సంప్రదించి శిశుసంక్షేమ అధికారులతో కలిసి కర్నూలు సి క్యాంపులో ఉన్న శిశు గృహంలో చేర్చారు. ఈపాప కోసం ఏవరైనా వచ్చినా అధారాలు చూపి తీసుకెళ్లవచ్చన్నారు. ఏవరు రాని యేడల ఆ శిశువును చైల్డ్ వల్ఫేర్ కమిటీ తీర్మానం ద్వారా అనాధగా నిర్ణయం తీసుకొని చట్ట ప్రకారం దత్తత కొరకు అన్‌లైన్ యందు ధరఖాస్తు చేసుకున్న దంపతులకు సిఆర్ఏ వారి సీనియార్టీ ప్రకారం దత్తత ఇవ్వబడుతుందని చైల్డ్ వేల్ఫేర్‌కమిటీ అధికారిని ఒక ప్రకటనలో తెలిపారు.

సండే ఎమ్మెల్యే అక్రమాలు, ల్యాండ్ మాఫియాకు కొదువలేదు...

నందా ్యల, ఏప్రిల్ 15, ప్రభాత వార్తః నంద్యాల పట్టణంలోని నడిబొడ్డున ఉన్న ప్రభుత ్వ స్కూల్ స్థలాన్ని హైకోర్టు ఇచ్చిన ఉత్త ర్వులు కాదని ఈ సండే ఎమ్మెల్యే అక్రమ కట్టడాలు నిర్మించడం దారుణమని టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం టిడిపి కార్యాలయంలో ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి మరో న్యాయవాది బాలస్వామి, మాజీ కౌన్సిలర్ చింతల సుబ్బరాయుడులతో కలిసి విలేఖరుల సమావేశాన్నినిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాలుగు సంవత ్సరాలోల ఏమి అభివృద్ధి సాధించారని సండే ఎమ్మెల్యేను ప్రశ్నిస్తే ఒక్క మెడికల్ కళాశాల అని చెబుతారని ఆయన అక్కడ కూడ తన అంకుల్ తనవారి పొలాలు వున్నందున మెడికల్ కళాశాల ఏర్పాటు చేశారని ఆరోపించారు. నంద్యాల్లో రియల్ ఏస్టేట్ దందా నడుస్తుందని దీనికి వత్తాసు పలకడం దారుణమన్నారు. హైకోర్టు ఉత్తర్వులు కాదని అ క్రమ కట్టడం నిర్మిస్తుంటే దందా ఎంత పకడ్బందిగా నడుస్తోందో అర్థమవుతుందన్నారు. పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని పబ్లిక్ స్థలంలో గోడను కట్టడం దారుణమని ఈ మాఫీయాను అడ్డుకోవాలని సిగ్గులేని ఈ ఎమ్మెల్యే అక్రమ కట్టడాలు ఆయన కోరుతున్నారు.అధికారులు కూడ భవిష్యత్తులో ఇబ్బందుల్లో పడతారని కోర్టు ఉత్తర్వులు కాదని ముందుకు వెళ్లితే ఎమ్మెల్యే కూడ ఏమిచేయలేరని మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు మీ ఉద్యోగాలు చుసుకోవాలని కోరారు. సమావేశంలో టిడిపి కార్యకర్తలు కోరారు.

వెంకటాపురంలో వీధిలైట్ల ఏర్పాటు

శిరివెళ్ల, ఏప్రిల్ 15, ప్రభాతవార్తః మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ పంచాయితీలో విద్యుత్ స్థంబాలకు ఎల్‌ఈడి బల్బులు ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ కందుల మల్లిశ్వరీ ప్రసాద్‌రెడ్డిలు పేర్కొన్నారు. కొత్తగా విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసి పలు కాలనీలకు విద్యుత్ వెలుగులు నింపామని ఆయన పేర్కొన్నారు. గ్రామంలోని చివరి కాలనీ వరకు విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తు న్నట్లు సర్పంచ్ కందుల మల్లిశ్వరీ ప్రసాద్‌రెడ్డిలు తెలిపారు.

పండుగలా అంబేద్కర్ జయంతి వేడుకలు

ఆలూరు రూరల్,ఏప్రిల్ 15,ప్రభాతవార్త : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శనివారం ఆలూరు నియోజకవర్గం హొళగుంద మండల పరిధిలోని వందవాగిలి గ్రామంలో పండుగలా నిర్వహించారు. ముందుగా సర్పంచ్ శేషన్న,మండల సొసైటీ చైర్మన్ మల్లికార్జున,ఎంపిటిసి కె లక్ష్మీకాంత్‌రెడ్డి,వైసిపి నాయకులు మేలిగిరి మల్లికార్జున,పంచాయతీ సెక్రటరీ నాగభూషణం తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత అభ్యుదయ సాంఘీక సంక్షేమ సంఘం అధ్యక్షులు హెచ్ దేవ పుత్ర,హెచ్ కృష్ణ,గోవిందప్ప,నరసప్ప,మహానంది,తలారి, దత్తాత్రేయ,నాగప్ప, మేకల జయన్న,మేకల తిమ్మప్ప,వడ్డే వెంకటేష్,మాల దుర్గప్ప,బండి కిష్టప్ప,భీమన్న,చంద్రశేఖర్,ఆది బసప్ప,మాల దుర్గప్ప,మాల యంకప్ప తదితరులు పాల్గొన్నారు.

అరికెరలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ :- మండల పరిధిలోని అరికెర గ్రామంలోని గురుకుల పాఠశాల నందు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు 2021-22,2022-23బ్యాచ్ ఆర్థిక సహాయంతో పాఠశాల,కళాశాల సిబ్బంది,ఉపాధ్యాయులు,అధ్యాఎ కుల సహకారంతో పాఠశాల,కళాశాల ఆవరణం నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ టి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్న, నరసింహులు,విద్యాసాగర్,మురళీమోహన్,అనిల్,రామాంజనేయులు,వెంకటేష్ పాల్గొన్నారు.

రానుంది టిడిపి ప్రభుత్వమే..

:- సైకో పోవాలి..సైకిల్ రావాలి..:- వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం :- వైసిపి పార్టీని బంగాళఖాతంలో కలిపే రోజులు దగ్గరలోనే ఉన్నాయి:- అధికారంలోకి రాగానే గుండ్రేవుల,వేదావతి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం :- వైకాపాపై తీవ్రంగా మండిపడ్డ నారా లోకేష్

తుగ్గలి,ఏప్రిల్ 15,ప్రభాతవార్త : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రానున్నది టిడిపి ప్రభుత్వమేనని టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఆయన ప్రజలనుద్దేశించి బహిరంగ సభలో మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో గత టిడిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప వైకాపా హయాంలో అభివృద్ధి శూన్యమన్నారు. వైకాపా పార్టీని ప్రజలు బంగాళఖాతంలో కలిపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మండిపడ్డారు. రాష్ట్ర సిఎం సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. సిఎం సంక్షేమ పథకాలను పైన ఒక బటన్..కింద ఒక బటన్..ఏర్పాటు చేసుకున్నారన్నారు. సంక్షేమ పథకాల పేరుతో పైన బటన్ నొక్కి ఇవ్వడం..కింద ధరలు పెంచి బటన్ నొక్కి దోచుకోవడం అని ఎద్దేవ చేశారు. అలాగే ఉద్యోగులకు అధికారంలోకి రాగానే పిఆర్‌సి ఇస్తానన్న సిఎం అధికారం చేజిక్కించుకున్న తర్వాత అధికారులను రోడ్డున పడేశారన్నారు. చదువుకున్న యువతకు ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను ఏ మాత్రం నెరవేర్చలేదన్నారు. దళితులకు సంక్షేమ పథకాల నిధులను కూడా విడుదల చేయక దళితులను కూడా మోసం చేశారన్నారు. రైతులకు నకిలీ విత్తనాలను సరఫరా చేసి రైతుల నడ్డి విరిచారన్నారు. సిఎం జగన్ పాదయాత్రలో పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని చెప్పిన మాటలు.. ఇచ్చిన వాగ్దానాలు ఏమయ్యాయని ఆయన నిలదీశారు. అలాగే ఇక్కడ ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వ భూములు కనిపిస్తే చాలు వాటిపై కన్నేసి వాటిని ఆక్రమించుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. వెల్దుర్తిలో ఒక దళిత కులానికి చెందిన భూమిని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. అలాగే ఇసుకను టిప్పర్ల ద్వార వేరే ప్రాంతాలకు తరలించి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో దోచుకోవడం తప్ప అభివృద్ధి ఎక్కడ జరగలేదన్నారు. వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే గుండ్రేవుల,వేదావతి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. పత్తికొండకు పరిశ్రమలు తీసుకొస్తామన్నారు. రైతులకు డ్రిప్పులను పంపిణీ చేస్తా మని,చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రం అభివృద్ధి చెందా లంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా టిడిపి ఇంచార్జ్ సోమిశెట్టి వెంటకేశ్వర్లు, పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఇ శ్యాంబా బు,మాజీ ఎమ్మెల్సీ కెఇ ప్రభాకర్,బిటి నాయుడు,తెదేపా నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పంచాయతీలో దరఖాస్తు ఆహ్వానం

మద్దికెర,ఏప్రిల్ 15,ప్రభాతవార్త : మద్దికెర గ్రామ పంచాయతీ పరిధిలో మద్దికెర,బొజ్జనాయినిపేట గ్రామాల్లో వీధిలైట్లు,రిపేరి చేయుట,కరెంటు ఫోల్స్ ఎక్కి లైట్లు వెలిగించుట,పిడబ్ల్యుఎస్ స్కీం,మోటర్లకు కరెంటు కనెక్షన్ రిపేరు చేయుట మొదలగు పనులు చేయుటకు సంబంధిత వృత్తిలో ప్రావీణ్యం వున్న వ్యక్తుల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు సర్పంచ్ బండారు సుహాసిని,పంచాయతీ కార్యదర్శి శ్రీహరిలు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలకు జీతం రూ.8వేలు చెల్లించబడుని అర్హత,ఆసక్తి ఉన్న వారు ఈ నెల 17వ తేదీలోపు పంచాయతీ కార్యాలయంలో అర్జీలు ఇవ్వాలన్నారు.

మద్దిలేటిస్వామికి రూ.8.67లక్షల ఆదాయం

బేతంచెర్ల,ఏప్రిల్15,ప్రభాతవార్త: ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రూ.8,67,681ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి,ఆలయ చైర్మన్ బి.సీతారామచంద్రుడులు శనివారం తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారికి చెల్లించిన మొక్కులతోపాటు లడ్డూ ప్రసాదాల విక్రయాలు,వసతిగృహాల అద్దెలు,లీజుల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు వారు తెలిపారు.స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు కోవిడ్ నిబంధనలు తప్పక పాటించాలని ఈవో కోరారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ఆవుకు,ఏప్రిల్15,ప్రభాతవార్త: ఆవుకు మండలంలోని శింగనపల్లె గ్రామానికి చెందిన రైతు సుమారు ఆరున్నర ఎకరాలు పొలాన్ని గుత్తకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు.ఈ సంవత్సరం మిరప పంట వేయడంతో సరైన దిగుబడి రాకపోవడంతో అతనికి సుమారు రూ.6.75లక్షల అప్పు అయిందని ఆ అప్పును తీర్చలేక జీవితం పై విరక్తి చెంది ఈనెల 13వ తేదిన పీడనీళ్ల మందు తాగి ఆత్మహత్య యత్నం చేశారు.ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం తెల్లవారుజామున మృతి చెందాడని మృతుడి భార్య రామతీర్థం మౌనిక ఇచ్చిన ఫిరా ్యదు మేరకు ఎస్ఐ జగదీశ్వరరెడ్డి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువగళం పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీసీ

బనగానపల్లెరూరల్,ఏప్రిల్15,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర శనివారం నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం ప్యాపిలి పట్టణంలోని విడిది కేంద్రం నుండి ప్రారంభమై కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గంలో ప్రవేశించిన సందర్భంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పాదయాత్రలో పాల్గొని నారా లోకేశ్‌కు ఘనంగా వీడ్కోలు పలికి అనంతరం కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవరా ్గనికి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని అదే విధంగా ప్రజలలో ఆదరణ ఎక్కువగా ఉందని ఆయ న తెలిపారు.రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీ విజయం తథ ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

మా నమ్మకం నువ్వే జగన్ మా భవిష్యత్తు నువ్వే జగనన్న

బనగానపల్లెరూరల్,ఏప్రిల్15,ప్రభా తవార్త: బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని అవుకుమెట్ట బిల్డింగ్‌ల లో శనివారం ఐదవ సచివాలయ కన్వీనర్లు ఎన్.శివప్రసాద్,పోలూరు వెంకటకృష్ణల ఆధ్వర ్యంలో మా నమ్మకం నువ్వే జగన్ మా భవిష్యత్తు నువ్వే జగనన్న అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.అదే విధంగా కన్వీనర్ల ఆధ్వర్యంలో మా నమ్మక నువ్వే జగన్ అనే స్టిక్కర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలకు అందిన ప్రభుత్వ సంక్షేమ ఫలాలను వివరించారు.అలాగే టీడీపీ ప్రభుత్వంలో చేసిన పనులను వివరిస్తూ,ఐదు ప్రశ్నలతో కూడిన బుక్‌లెట్ నందు ప్రతి ఇంటి దగ్గర వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని ఆయా ప్రజలకు వివరించారు.అదే విధంగా ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్లను గృహసారథులు,సచివాలయ కన్వీనర్లు అతికించారు.ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ రానున్న 2024ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అదే విధంగా బనగానపల్లె నియోజకవర్గానికి కాటసాని రామిరెడ్డిని ఎమ్మెల్యేగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు.ఈ విధంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలంటే అది ఒక్క సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని కనుక ప్రతిఒక్కరు వైసీపీకి ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పోలూరు వెంకటసుబ్బయ్య,పుల్లారెడ్డి,పుల్లయ ్య గౌడ్,చంద్రమోహన్, వలంటీర్లు పాల్గొన్

నారా లోకేశ్ నాయుడు సమాచారం తెలుసుకుని మాట్లాడు

- నేను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిస్తేనే ఇంటింటికి తాగునీరు అందిస్తున్నా
- మీ నాన్న ఎనిమిదిసార్లు ఎమ్మెల్యే,రెండుసార్లు ముఖ్యమంత్రి మరీ కుప్పంలో తాగునీరు అందించారా - అక్రమ మైనింగ్ 90శాతం టీడీపీ నాయకులే - ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

బేతంచెర్ల,ఏప్రిల్15,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారం,నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నేను నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందించలేకపోతున్నాను మరీ ఎనిమిదిసార్లు కుప్పం ఎమ్మెల్యేగా,రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన మీ నాన్న నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో తాగునీరు అందించారా అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పై రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి నారా లోకేశ్ నాయుడు సమాచారం తెలుసుకుని మాట్లాడు అని ఘాటుగా విమర్శించారు.మండల పరిధిలోని సీతారామాపురం మెట్ట నుండి గ్రామం వరకు రూ.2.80కోట్లతో వేసిన డబుల్ రోడ్డును ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి,సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి,ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,బాబుల్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు.అనంతరం నూతనంగా వేసిన రోడ్డు పై గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ వేదిక వరకు నాయకులు,పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.సభను ఉద్దేశించి ఆర్థికశాఖ మంత్రి మాట్లాడుతూ నారా లోకేశ్ నాయుడు విమర్శించే విమర్శల్లో అర్థంలేదని ఆయన అన్నారు.నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నేనే రాబోయే నవంబర్,డిసెంబర్ నాటికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఇంటింటికి తాగునీటిని అందించడం జరుగుతుందన్నారు.మరి కుప్పం నుండి ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా గెలిచి,రెండుసార్లు ముఖ్యమ ంత్రిగా పనిచేసిన మీ నాన్న నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గానికి తాగునీటిని అందించారా అని ఘాటుగా ప్రశ్నించారు.ఇక నియోజకవర్గంలో ఇసుక మాఫియా జరుగుతుందని చెప్పడం తగదన్నారు.నియోజకవర్గంలో ఎక్కడా కూడా ఒక నది లేకున్న ఇసుక మాఫియా ఎలా జరుగుతుందని ఈ విమర్శలో ఏమైనా అర్థముందా అని ఆయన ప్రశ్నించారు.నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ జరుగుతుందన్నదాని పై మైనింగ్ అధికారులతో జాబితా తెప్పిస్తే వాటిలో 90శాతం టీడీపీ నాయకులే అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నట్లు ఉందని మంత్రి అన్నారు.కేవలం చీటీలు ఇస్తే తీసుకుని చదివే మీ నాన్న నీకున్న లక్షణాన్ని వదులుకోండని వాటిలో ఉన్న విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి మాట్లాడాలని గతంలో ఎన్నోసార్లు మీ నాన్నకు అసెంబ్లీలోనే హితవు పలికానని మంత్రి అన్నారు.ఇక నుండి అక్రమ మైనింగ్ చేస్తున్న వారిపై మీరు చెప్పినట్లుగా చర్యలు చేపడతామని మంత్రి అన్నారు.ఇక అభివృద్ధి విషయానికి వస్తే ఎన్నో విద్యా సంస్థలను గ్రామ గ్రామానికి చక్కటి

రహదారులను పేద యువతీ యువకులకు ఉపాధి కల్పించే నైపుణ్యాలను,రైతుల భూములకు విలువలు పెరిగేలా రోడ్లను ఇలా ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు.వీటన్నింటికి కళ్లెదుట చూసీ కూడా కళ్లులేని కబోదుల్లా మాట్లాడడం తగదన్నారు.ఇక వీటికి తోడు రాష్ట్ర ముఖ్యమ ంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.ఇలాంటివన్నీ చూసీ కూడా బాదుడే బాదుడు,ఇతర కార్యక్రమాల పేరుతో కళ్లబొల్లి మాటలు చెప్పేటువంటి టీడీపీ నాయకుల మాటలను నమ్మవద్దని ప్రజలకు ఆయన హితవు పలికారు.ఆయనతోపాటు ఆర్‌అండ్‌బీ,పంచాయతీరాజ్,రెవెన్యూ ఉన్నతాధికారులతోపాటు స్థానిక అధికారులు,నాయకులు బుగ్గన చంద్రారెడ్డి,జెడ్పీటీసీ శివలక్ష్మి,అధిక సంఖ్యలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలించిన తెలుగుగంగ ఎస్ఈ

బండిఆత్మకూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్తఃి బండిఆత్మకూరు మండలంలోని సంతజూటూరు గ్రామంలో పంట పొలాలను తెలుగుగంగ ఎస్ఈ వెంకటర మణయ్య పరిశీలించారు. వారు మాట్లాడుతూ 3,4,5,6,7 బ్లాకుల రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయి అనే ఫిర్యాదుమేరకు పంట పొలాలను పరిశీలించామన్నారు. తెలుగుగంగ ద్వారా ఈనెల 18 వరకు సాగునీరు అందిస్తామని రైతులు త్వరగా పంట పొలాలకు నీరుపెట్టుకోవాలని తెలిపారు. రైతులు మాట్లాడుతూ ఈనెల 25 వరకు సాగునీరు అందించాలని లేకపోతే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని వరికంకులు పాలుపోసుకునే దశలో ఉన్నాయని నీరు రాకపోతే బొందుపోతాయని ఎస్ఈ దగ్గర రైతులు కన్నీరు మున్నీరు అయ్యారు. ఈవిషయంపై ఎస్ఈ ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రతిరైతు నష్టపోకుండా చర్యలు తీసుంటామని తెలిపారు. ఈయన వెంట తెలుగుగంగ డిఇలు వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, రైతులు ముమ్మడి నాగేంద్రారెడ్డి, ఉమ్మడి శ్రీనివాసరెడ్డి, లింగాపురం కృష్ణారెడ్డి, సర్పంచ్ యలగల రామచంద్రుడు, పెద్దదేవులాపురం సర్పంచ్ పెద్దన్న, భూపని నడిపి ఎల్లయ్య, అంబటి కృష్ణారెడ్డి, వెంకటేష్, బాలయ్య, రామాపురం, లింగాపురం, చిన్నదేవులాపురం, రైతులు ఉన్నారు.

ముస్లిం సోదరులంతా ఆనందంగా ఉండాలి

- వెల్దుర్తిలో ముస్లింలకు పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ఇఫ్తార్ విందు

వెల్దుర్తి,ఏప్రిల్15,ప్రభాతవార్త : వెల్దుర్తి పట్టణంలోని ముస్లిం సోదరులకు జామీయా మస్‌జిద్‌లో రాత్రి పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగా టిశ్రీదేవి ఇఫ్తార్ విందును ఏర్పాటుచేశారు.ఇఫ్తార్ ప్రార్థనల అనంతరం ఎమ్మె ల్యే శ్రీదేవి మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,వైకాపా నాయకులతో కలిసి జామీయా మస్‌జిద్‌కు చేరుకున్నారు. ఆమెకు ముస్లిం సోదరులు సాదరంగా ఆహ్వానించారు.పత్తికొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.యస్.ఆరిఫ్,గురువులు,ముస్లిం పెద్దలతో కలిసి ఎమ్మెల్యే శ్రీదేవికి,బొమ్మనరవిరెడ్డికి పూలమాల వేసి శాలువలతో సత్కరించారు.అనంతరం గురువులు ఎమ్మెల్యేతో కలిసి దువా చేశారు.ఆమె రాబోవు రోజుల్లో ఉన్నతస్థాయికి చేరుకొని ప్రజలకు మరింత సేవ చేయాలని అల్లా దీవెనలు ఆమెకు,ఆమె కుటుంబానికి సదా ఉండాలని కోరారు.ఉపవాసదీక్ష పూనిన ముస్లిం సోదరులకు ఆమె స్వయంగా ఆహారాన్ని వడ్డించారు.ముస్లిం సోదరులతో కలిసి ఆమె ఫలహారాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో ఎంతో భక్తిశ్రద్ధలతో కఠినంగా ఉపవాసదీక్షలు చేస్తున్నారని వారందరూ వారి కుటుంబసభ్యులతో ఆనందంగా ఉండాలని ఆ అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు.ముందుగానే ముస్లిం సోదరులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లి ం పెద్దలు,గురువులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన యువగళం పాదయాత్ర

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం
పాదయాత్రలో నారాలోకేష్ హామీ

ప్యాపిలి, ఏప్రిల్15(ప్రభాతవార్త): టిడిపి జాతీయ కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర గురువారం అనంతపురం జిల్లా నుండి ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్యాపిలి మండలంలోని డి.రంగాపురం వద్ద నంద్యాల జిల్లాలోకి ప్రవేశించింది. డి.రంగాపురం, జక్కసానికుంట్ల, హెచ్‌ఆర్.పల్లె, గుడిపాడు, మన్నెకుంట, ప్యాపిలి, ఎర్రగుంట ్లపల్లె, ఎస్.రంగాపురం మీదుగా తుగ్గలి మండలంలోని శబాష్‌పురానికి చేరుకుని పత్తికొండ నియోజకవర్గానికి చేరింది. ప్యాపిలి మండలంలో జరిగిన నారా లోకేష్ యువగళం పాదయాత్రలో రైతులు, యాదవులు, ఎస్సీలు, చేనేత కార్మికులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దారి పొడవున ప్రజలు నారాలోకేష్‌కు బ్రహ్మరథం పట్టారు. వృద్ధులు, మహిళలు, పిల్లలు నారాలోకేష్‌తో కలిసి పాదయాత్ర చేశారు. జిల్లాకు చెందిన అగ్రనేతలు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి పాదయాత్రను జయప్రదం చేశారు. ప్యాపిలిలో నిర్వహించిన బహిరంగసభలో నారాలోకేష్ ప్రసంగం జోష్‌గా సాగింది. వైకాపా ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలు, ప్రజా సమస్యలు, డోన్ నియోజకవర్గంలో వైకాపా నాయకుల అక్రమాలు, అవినీతి, భూకబ్జాలు, దందాలపై నారా లోకేష్ చేసిన దండయాత్ర ప్రజలను ఆకట్టుకుంది. మంత్రి బుగ్గనను అప్పులు మంత్రిగా, ముఖ్యమంత్రి జగన్‌ను రిచ మోహన్‌గా సంబోధించి చేసిన ఎద్దేవాలు ఆకట్టుకునా ్నయి. నారాలోకేష్ నిర్వహించిన పాదయాత్ర డోన్ నియోజక వర్గంలో రాజకీయాలను రసవత్తరంగా మారాయని చెప్పవచ్చు. పాద యాత్రను విజయవంత చేసిన టిడిపి నాయకులకు, కార్యకర్తలకు,ప్రజలకు టిడిపి ఇన్‌చార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి, యువనేత గౌతంరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రిపై అవాస్తమైన ఆరోపణలు చేస్తే సహించం

ప్యాపిలి ఏప్రిల్15(ప్రభాతవార్త): రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డిపై అవాస్తవమైన ఆరోపణలు చేస్తే సహించమని వైకాపా నాయకులు శ్రీరాములు, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి అన్నారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాలుగేళ్లలో చేసిన అభివృద్ధిని తమ వెంట వస్తే చూపిస్తామని, కరా ్నటక నుండి లిక్కరు విక్రయిస్తున్నట్లు చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపిస్తే శిక్షకు సిద్ధమని, లిక్కరు మాఫియాగా ఏర్పడి దోచుకున్న టిడిపి నాయకులు తమపై ఆరోపణలు చేయడం ఏమిటని ఖండించారు. టిడిపి కార్యాలయాన్ని కబ్జా చేసి నిర్మించారని, కబ్జాలు చేసిందేవ్వరో ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. ఆర్థికశాఖ మంత్రిని అప్పుల అప్పారావు అని సినిమా పేర్లతో పిలిస్తే సహించమని హెచ్చరించారు. నారాలోకేష్ స్థాయికి మించి మాట్లాడటం సముచితం కాదని గురు ్తు చేశారు. యువగళం పాదయాత్రలో డ్రామా కంపెనీ మారదని, మాట్లాడానికి రాదని, చెప్పింది విని అవాస్తవాల విమర్శలు, ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు పోస్టు ప్రసాద్, జిల్లా బీసి సెల్ కమిటి అధ్యక్షులు దినేష్‌గౌడ్, బోరా మల్లికార్జునరెడ్డి, రామచ ంద్రుడు, చంద్రశేఖర్, రాజా మురళి, బోరెడ్డి రఘు, గండికోట చిన్న రామాంజనేయులు, కొండయ్య, షాషావలి, ఎస్‌కె.వలి, న్యాయవాది నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

నాదెండ్ల మనోహర్‌ను కలిసిన జనసేన నాయకులు

మంత్రాలయం, ఏప్రిల్ 15,ప్రభాతవార్త: జనసే న పార్టీ పిఏసి ఛైర్మెన్ నాదెండ్ల మనోహర్‌ను మంత్రాలయం జనసేన నాయకులు యేసేపు, గణేష్‌లు శనివారంమ ర్యాద పూర్వకంగా కలిశారు.మనోహ ర్ కర్నూలుకు విచ్చేసిన సం దర్భంగా వారు ఆయనను కలి సి నియోజకవర్గ సమస్యలపై చర్చించారు.రాజకీయ పరిస్థితు లను మనోహర్‌కు వివరించారు.అనంతరం త్వరలోనే జిల్లా,గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు మనోహర్ చెప్పినట్లు తెలిపారు.పార్టీకోసం కష్టపడ్డ వారిని పార్టీ ఎప్పుడూ వదులుకోదని చెప్పారు.రాష్ట్రంలో త్వరలోనే అధ్యక్షులు పవన్‌కళ్యాన్ వారాహి యాత్ర ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.నియోజకవర్గంలో పార్టీని ఇదేవిధంగా ముందుకు తీసుకువెళ్ళాలని చెప్పినట్లు వెల్లడించారు.

గడ్డివాము దగ్ధం-రూ.50వేలు ఆస్తినష్టం

హొళగుంద,ఏప్రిల్ 15,ప్రభాతవార్త : మండల కేంద్రమైన హొళగుందలో ఎదురు బసవన్న గుడి వద్ద కట్టెమ్మ గడ్డివాము దగ్ధమైనట్లు భాదితురాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాయంత్రం ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైందని స్థానికులు గమనించి మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నించారు. అలాగే భాదితురాలు కట్టెమ్మకు సమాచారం అందించారు. గడ్డి దగ్ధమై కాలిబూడిద కావడంతో రూ.50వేలు ఆస్తినష్టం వాటిల్లినట్లు భాదితురాలు వాపోయింది. ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆమె కోరారు.

బీరవోలు ప్రాథమిక పాఠశాలను సందర్శించిన మండల విద్యాశాఖాధికారి

పగిడ్యాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : పగిడ్యాల మండలం బీరవోలు ప్రాథమిక పాఠశాలను శనివారం మండల విద్యాశాఖాధికారి సుభాన్ సందర్శించారు. పాఠశాలలో నోబ్యాగ్ డే నిర్వహిస్తుండగా విద్యార్థులచే మమేకమై విద్యార్థులు ఖటలు పాటలు వారి సాంస్కృతిక కార్యక్రమాలు తనిఖీ చేశారు. విద్యార్థులు ఎంతో అనందంగా ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. అనంతరం మధ్యాహ్నభోజనం విద్యార్థులతో కలిసి మండల విద్యాశాఖాధికారి సుభాన్ భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు.

రైతు చెంతకే భూసార పరీక్ష ఫలితాలు

నందికొట్కూరు,ఏప్రిల్ 15,ప్రభాతవార్త: ప్రత్యేక కమీషనర్ అగ్రికల్చర్ ఆదేశాల మేరకు 2023 ఏప్రిల్ 2వ వారాన్ని మట్టి పరీక్ష శిక్షణ వారంగా నామకరణ చేయడం జరిగిందని ఇక రైతు చెంతకే భూసార పరీక్ష ఫలితాలు అని జిల్లా వనరుల కేంద్రం నంద్యాల ఏడిఏ మంజులవాణి తెలిపారు. శనివారం స్థానిక ఆత్మభవనంలో నిర్వహించిన భూసార పరీక్ష శిక్షణ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎడిఏ మాట్లాడుతు భూ భౌగోళిక స్థితి, నేలల సారవంతం, ఎరువుల వినియోగం పై వివరించారు. మండల వ్యాప్తంగా ఆర్.బి.కె.అధికారులు ఈ రోజు 28 మట్టి నమూనాలను సేకరించి కర్నూలు మట్టి పరీక్ష కేంద్రానికి పంపాలని తెలిపారు. భూమి రకాలు,ప్రాముఖ్యత, జిల్లాలోని భూసార పరీక్ష పటం, భూమి సావంతాన్ని, భూమి పరీక్షలో భాగంగా మట్టి నమూనాల సేకరణ, పరీక్షంచు పద్ధతి, భూసార పరీక్షా ఫలితాల రికార్డులను ఏడిఏ మంజులవాణి రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఒ బి.శ్రావణి, ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాలను అధికారులు సందర్శించాలి -ఎమ్మెల్యే

నందికొట్కూరు,ఏప్రిల్ 15,ప్రభాతవార్త: రాష్ట్ర ఉద్యానవన శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ కేంద్రాలను సంభంధిత అధికారులు సందర్శించి తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని 10.బొల్లవరం గ్రామంలో శ్రీభ్రమరాంభిక మహిళ శక్తి రైతు ఉత్పత్తిదారుల సంఘం తరుపున రూ.15 లక్షలతో నిర్మించిన ఉద్యానవన వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు అన్ని అవకాశాలు కల్పిస్తున్నదని నేడు ఇక్కడ ఉత్పత్తుల కేంద్రం ప్రారంభించడం చాలమంచిదని, దీనిని చక్కగా చేసుకొని మంచి పేరు తెచ్చు కోవాలని ఆయన తెలిపారు. నంద్యాల జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు మాట్లాడుతు రైతులు గ్రూపు సంఘాలుగా ఏర్పడి ఇలాంటి కేంద్రాలు ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం సహాకారం అంధిస్తుందని ప్రస్తుతం ఇక్కడ నిర్మించిన కేంద్రం ఖర్చు రూ.15లక్షలు అని ఇందులో సబ్సీడీలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వీరం జయలక్ష్మిదేవి, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షురాలు మల్వేశ్వరి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ రమాదేవి, ఉర్దు అకాడమి డైరెక్టర్ అబ్దుల్ షకూర్, ఎం.పి.పి.మురళీకృష్ణారెడ్డి, తహసిల్దార్ రాజశేఖర్‌బాబు, ఎం.పి.డి.ఒ.శోభారాణి, మండల ఏఒ బి.శ్రావణి, ఉద్యానశాఖ అధికారిణి తేజశ్వని, ఎం.పి.టి.సి. సుజాత, కౌన్సిలర్ ధర్మారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మద్దూరు హరిసర్వోత్తమరెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

గడప గడపలో ఎమ్మెల్యేకు ప్రజల నిరసన సెగ

- జుట్టు తెలబడుతున్నా.. రోడ్లకు దశ మారడం లేదు

ల్లకోడుమూరు,ఏప్రిల్ 15, ప్రభాతవార్త ఃి కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు నిరసన సెగ చూపించారు. పట్టణంలోని చిన్నబోయ వీధిలో అధ్వాన్నంగా మారిన సిసి రోడ్లను చూడండి, ఈ మార్గాన వెళ్లే ప్రజలు అడుగడుగునా గుంతలు ఏర్పడిన వాటి మధ్య ఎలా నడుస్తున్నామో చూడండి అని కాలనీ వాసులు ఎమ్మెల్యేకి దెబ్బతిన్న రోడ్ల స్థితిని గూర్చి వివరించారు. ప్రజల ఇబ్బందులపై స్పందించిన ఎమ్మెల్యే రోడ్ల గురించి త్వరలో చర్యలు తీసుకుంటానని చెప్పుకొస్తున్నా.. ఎమ్మెల్యే మాటలకు యువకులు అడ్డుపడ్డారు. ఇలా ఎన్ని సార్లు కాలనీ ప్రజలకు హామీలు ఇస్తారూ... ఇప్పటికే తమ జుట్టు తెల్లబడుతున్నాయని ఎమ్మెల్యేతో వాదనలకు దిగారు. గత నాల్గేళ్లుగా చిన్నబోయ వీధిలో రోడ్లు దయనీయమారాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఇదే కాలనీలోని ప్రజలు అంతా తమకు ఇళ్ల స్థలాలు లేవని, జగనన్న పథకాలు అందడం లేదని పలు సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై ఎమ్మెల్యే వెంటనే కలుగజేసుకొని ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై త్వరలోనే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటానని హామిచ్చారు. అనంతరం ఆయా కాలనీలలో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు అడ్డుగుల రాజశేఖరరెడ్డి,లాయర్ ప్రభాకర్,అడ్డుగుల ప్రతాప్‌రెడ్డి,డాక్టర్ షాకీర్,బలరాం,జయ్యన్న,వెంకటేశ్వర్లు,అడ్డుగుల నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

19 నుంచి ఉమ్మడి కర్నూలు జిల్లాలో 10వ తరగతి ప్రశ్నపత్రాల దిద్దుడు కార్యక్రమం

-జిల్లాకు 2,38,375 ప్రశ్నపత్రాలు
-నంద్యాల జిల్లాలో స్పాట్‌వ్యాల్యుయేషన్ లేదు

నంద్యాల విద్య, ఏప్రిల్ 15, ప్రభాతవార్తఃి ఉమ్మడి కర్నూలు జిల్లాలో పదవ తరగతి పరీక్షలు శనివారం నాటితో సాంఘీక శాస్త్రంతో ముగిశాయి. సోమవారం మిగిలిన సంస్కృతం పరీక్షలు నిర్వహించనున్నారు. నంద్యాల జిల్లాకు పరీక్షలు దిద్దే స్పాట్‌వ్యాల్యుయేషన్ ఇవ్వకపోవడం విశేషం. కర్నూ ్నలు విద్యాశాఖాధికారి రంగారెడ్డి తెలిపిన వివరాల మేరకు ఈనెల 19 నుంచి కర్నూలులోని మాంటిస్సోరి స్కూల్ నందు ప్రశ్నపత్రాలు దిద్దే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున ్నట్లు తెలిపారు. అసిసె ంటు ఎగ్జామినర్లుగా 833 మంది, చీఫ్ ఎగ్జామినర్లుగా 267 మంది స్పెషల్ అసిస్టెంట్‌లుగా 267 మందిని విధులు నిర్వహించేందుకుఉత్తర్వులు జారీచేశామని తెలిపారు. నంద్యాల జిల్లా నుంచి కేవలం 25 నుంచి 30 మంది ఉపాధ్యాయులను మా త్రమే స్పాట్ వ్యాల్యుయేషన్‌కు తీసుకుంటున్నట్లు తెలిపారు. నంద్యాల జిల్లా విద్యాశా ఖాధికారి ఎం అనురాధ అనుమతిస్తే వారిని విధులకు తీసుకుంటామని రంగారెడ్డి తెలిపారు. స్పాట్‌వ్యాల్యు యేషన్‌లో అన్ని వసతులు ఏర్పాటు చేశామని, మధ్యాహ్నభోజన వసతి కల్పించామన్నారు. జిల్లాకు 2,38,375 ప్రశ్నపత్రాలు జిల్లాకు వచ్చాయని ఒక్కొక 8 సబ్జెక్టుకు సుమారు 22 వేల ప్రశ్నపత్రాలు వచ్చాయన్నారు. 1350 మందిని విధులకు తీసుకుంటున్నామన్నారు. విధుల పట్ల ఏవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కర్నూలు జిల్లాకు సరిపడు ప్రశ్నపత్రాలు రావడంతో నంద్యాల జిల్ా లోని ఎక్కువ మంది ఉపాధ్యాయులను విధులకు పిలువలేదన్నారు. కర్నూలు చుట్టుపక్కల ఉన్నటువంటి వారు వ్యాల్యుయేషన్‌కు ఇష్టమున్నవారు డిఇఒ అనుమతితో హాజరుకావాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మంత్రాలయం,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:మండల పరిధిలోని వి.తిమ్మాపురం గ్రామంలో అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ వేణుగోపాల్‌రాజు శనివారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు గ్రామానికి చెందిన బోయ గోవిందు అనేవ్యక్తి ప్రభుత్వం నుండి ఎటువ ంటి అనుమతు లు లేకుండా ఇసుకను రవాణా చేస్తుండడంతో తమ సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నట్లు చెప్పారు.అదేవిధంగా మాధవరం గ్రామానికి చెందిన కురువ తిమ్మ ప్ప కూడా ఎటువంటి అనుమతులు లేకుండా నదినుండి ఇసుకను రవాణా చేస్తుండడంతో పట్టుకున్నట్లు మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు తెలిపారు.రెండు ట్రాక్టర్లను సీజ్‌చేసి తదుపరి చర్యల నిమిత్తం మండల తహశీల్దార్‌కు అప్పగించినట్లు వెల్లడించారు.

తలపై ఇటుక పడడంతో వ్యక్తి మృతి

వెలుగోడు,ఏప్రిల్ 15,ప్రభాతవార్త: మండల కేంద్రంలో వీధిలో నడుచుకుంటు వెళుతున్న వ్యక్తిపై తలపై ఇటుక పడడంతో వ్యక్తి మృతి చెందాడు. శనివారం ఉదయం షేక్.రఫిక్ (45) అనే వ్యక్తి ఇంటి నుండి బయటికి పనిమీద వెళుతుండగా షరీప్ అనే వ్యక్తి ఇంటిపై కోతుల గుంపు గెంటుతు ఇటుకను కిందికి దొబ్బడంతో అది రఫిక్‌పై పడింది. దీంతో ఆయన తీవ్రగాయాలకు గురి అయ్యాడు. వెంటనే నంద్యాల హాస్పటల్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతు కోలుకోలేక మృతి చెందినట్లుగా కుటుంబీకులు తెలిపారు.

ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఆశావర్కర్

నందికొట్కూరు, ఏప్రిల్ 15,ప్రభాతవార్త: పట్టణంలోని నాలుగువ సచివాలయ పరిధిలో పని చేస్తున్న ఆశా వర్కర్ ఎస్.నజిరున్నిషా శని వారం నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. దీనిని గమనిం చిన చుట్ట ప్రక్కల వారు స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్సలు అంధించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు.
ఎ.ఎన్.ఎం. వేదింపులే సంఘటనకు కారణం సిఐటియు నాయకులు: ముస్సిపాల్టి పరిధిలో గత 19 ఏళ్ళుగా ఆశావర్కర్‌గా ప్రజలకు సేవలు అంధిస్తూ మంచి పేరు ఉన్న ఆశావర్కర్ ఎస్.నజిరున్నిషాను ఎ.ఎన్.ఎం.గా ఉన్న సావిత్రి నిత్యం వేధిస్తుండడం వలనే ఆశా వర్కర్ తీవ్ర మనోవేధనకు గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పండిందని సిఐటియు నాయకులు ఆరోపించారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆశా వర్కర్‌ని వారు పరామర్శించారు. దీనిపై సంభంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పంధించి ఎ.ఎన్.ఎం.పై తగిన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు కె.బాస్కర్‌రెడ్డి, వ్యా.కా.స.జిల్లా సహాయ కార్యదర్శి పి.వక్కిర్‌సాహెబ్, పట్టణ అధ్యక్షురాలు జయరాణి డిమాండ్ చేశారు.

వైకాపా పార్టీ ప్రజల్లో ఆదరణ కోల్పోయింది

:- తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం
మల్లికార్జునచౌదరి,మాజీ టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్

**ఆలూరు,ఏప్రిల్ 15,ప్రభాతవార్త :